ఆర్టీసీ డిపోలో న్యాయ విజ్ఞాన సదస్సు

సీనియర్ సివిల్ జడ్జ్ నిర్మల

విశాలాంధ్ర - టెక్కలి : మండల కేంద్రంలో స్థానిక ఏపీఎస్ ఆర్టీసీ డిపో లో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జ్ బి నిర్మల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికులు యొక్క హక్కులు అనే అంశాలపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరుగు తుందని, ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు, బార్ అసోసియేషన్ సభ్యులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

కళా జాతరను జయప్రదం చేయండి : వామపక్ష నాయకులు పిలుపు

విశాలాంధ్ర - పలాస : కార్గో ఎయిర్ పోర్ట్ కు వ్యతిరేకంగా మే 6న జరగనున్న కళా జాతరను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు మద్దిల. రామారావు పిలుపునిచ్చారు. బుధవారం కాశీబుగ్గ సిఐటియు కార్యాలయం ఆవరణలో బలవంతపు భూసేకరణ ఆపాలని, సముద్రతీర ప్రాంతాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్ట పెట్టొద్దని కోరుతూ పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసు ఆధ్వర్యంలో మేధో మదన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా జీవనం సాగిస్తున్న ప్రజల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం, శ్రీకాకుళం జిల్లాకు రక్షణ కవచంగా ఉన్న తీర ప్రాంతంలో లక్షలాది చెట్లు నరికి పర్యావరణానికి ముప్పు తేవడం జిల్లా అభివృద్ధి ఎలా అవుతుందని కేంద్ర పౌర విమానాల శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును వారు ప్రశ్నించారు. ఇక్కడ ప్రజలు ఎవరు కార్గో ఎయిర్ పోర్ట్ కోరడం లేదని జిల్లాకు వంశధార రిజర్వాయర్ పూర్తి చేసి చివరి భూముల వరకు రెండు పంటలకు నీరు ఇవ్వాలని కోరుతున్నారని వారన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ డబుల్ ఇంజన్ సర్కారే అధికారంలో ఉందని నేరేడు బ్యారేజీ కోసం నోటిఫికేషన్ ఎందుకు వేయించడం లేదని కేంద్రమంత్రిని వారు ప్రశ్నించారు. ఎయిర్ పోర్ట్ వస్తే ఉద్యోగాలు వస్తాయని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని. ఇప్పటికే జిల్లాలో నిర్వాసితులైన ప్రజలకు ఎవరికైనా ఒక్క ఉద్యోగం అయిన మీరిచ్చారా అని ప్రశ్నించారు. బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి మే 6న జరిగే కళా జాతరలో అత్యధిక మంది పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో కార్గో ఎయిర్ పోర్ట్ పోరాట కమిటీ కార్యదర్శి జోగి. అప్పారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే మోహన్ రావు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు వంకల మాధవరావు, పోతనపల్లి కుసుమ,సిపిఐ పలాస కార్యదర్శి చాపర వేణు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు కోనేరు. రమేష్, సిఐటియు కార్యదర్శి ఎన్. గణపతి, జె. భాగ్యలక్ష్మి,పోరాట కమిటీ నాయకులు లండ. రామస్వామి, గుంటు .లోకనాథం, నల్ల. పరశురాం, పొ ట్టి .యోగేష్, గుంట. పాపారావు ఫో ట్టి. మోహన్ రావు, గుంట. జో గిరాజు, సియారి. శ్యాము,జోగి .శ్రీదేవి, చెగుటి. ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

జిమ్నాస్టిక్ కోచ్‌గా గిరిజన యువకుడు

విశాలాంధ్ర - మెళియాపుట్టి : మాతృదేశానికి సేవ చేయాలనే దృక్పథంతో ఉద్యోగ అన్వేషణలో భాగంగా బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ విభాగంలో చేరి అంచె లంచె లుగా ఉద్యోగ విధి నిర్వాహణలో భాగంగా ఈ ప్రాంతానికి చెందిన యువకుడు జిమ్నాస్టిక్ కోచ్‌గా నియమింపడం పట్ల యువకులు, కుటుంబీకులు, ఈ ప్రాంతీయులు యువకునికి అభినందిస్తూనే ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే జిమ్నాస్టిక్ కోచ్‌గా గిరిజన యువకుడు బుధవారం నియమితులయ్యారు. అస్సాం బార్డర్ సెక్యురిటీ ఫోర్స్‌లో స్పోర్ట్స్ విభాగంలో సుమారు పదేళ్ళ క్రితం ఉద్యోగం సంబంధించిన మెళియాపుట్టి మండలంలో గల బందపల్లి కాలనీ గ్రామానికి చెందిన సవర రామారావు అనే గిరిజన యువకుడుని జి మ్నాస్టిక్ విభాగంలో కోచ్‌గా నియమిస్తున్నట్టు బిఎస్ ఎఫ్ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. గేమ్స్‌లో వివిధ విభాగాలకు నియమించినప్పటికీ తమ గ్రామస్తుడు జిమ్నాస్టిక్ కోచ్గా నియమితం కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు.

శివ్వాల, కిమిడిలకు తూర్పుకాపు నాయకుల అభినందన

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల పరిధిలో డీసీసీబీ చైర్మన్‌లగా శివ్వాల సూర్యనారాయణ, కిమిడి నాగార్జున బాబులకు పదవులు వరించడం పట్ల శ్రీకాకుళం జిల్లా తూర్పుకాపు సామాజిక వర్గం ప్రతినిధులు సురంగి మోహనరావు, డోల జగన్మోహన్ రావు, లంక గాంధీ, శాసపు జోగినాయుడులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో అత్యధిక శాతం జనాభా కలిగిన తూర్పు కాపు సామాజిక వర్గానికి సముచిత గుర్తింపు గౌరవం కల్పించిన కూటమి ప్రభుత్వానికి నేతలకు అభినందించారు. అధికారంలోకి వచ్చిన 11 నెలల అనంతరం కూటమి ప్రభుత్వం రెండు జిల్లాల పరిధిలో ఉన్న తూర్పు కాపు సామాజిక వర్గం జనాభాను దృష్టిలో పెట్టుకొని, పార్టీలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న శివ్వాల సూర్యం, కిమిడి నాగార్జున బాబులకు కీలకమైన డీసీసీబీ చైర్మన్ పదవులు కట్టబెట్టిన సీఎం చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు రెండు జిల్లాలకు చెందిన మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులకు తూర్పు కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవుల భర్తీలో పార్టీపై విధేయతకే పెద్దపీట వేసిందన్నారు. ఓ సీనియర్ నాయకుడికి, ఓ యువనేతకు ఈ పదవుల కట్టబెట్టడం ద్వారా సీనియర్లతో పాటు యువకులు కూడా పార్టీకి అవసరమని చాటి చెప్పింది. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఎటువంటి అధికార పదవి లభించని శ్రీకాకుళం, విజయ నగరం జిల్లాల నాయకులకు ఈ పదవులను కట్టబెట్టిందన్నారు. శ్రీకాకుళం విజయనగరంజిల్లాల పరిధిలో కీలకమైన డీసీసీబీ ఛైర్మన్ పదవులకు సరుబుజ్జిలి మండలం షళంత్రి గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నేత శివ్వాల సూర్యనారాయణ దశాబ్దాలుగా పార్టీలోనే కొనసాగుతూ ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయనకు ఈ పదవి వరించడంపై జిల్లా వ్యాప్తంగా తూర్పు కాపు సామాజిక వర్గం నేతలు అంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు సహకార బ్యాంకింగ్ వ్యవస్థ సేవలు మరింత విస్తృత పరిచేందుకు ఈ పదవులు ఎంతగానో ఉపయోగ పడతాయి అని అన్నారు. శ్రీకాకుళం జిల్లా తూర్పు కాపు ఉద్యోగ సంక్షేమ సంఘం ప్రతినిధులు కూడా ఒక ప్రకటనలో అభినందించారు.

పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు

విశాలాంధ్ర - జలుమూరు : రాష్ట్ర ప్రదేశ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ని గౌరవపూర్వకంగా బుధవారం కలసిన శ్రీకాకుళం కాంగ్రెస్ పార్టీ నేతలు ఆంధ్ర రత్న భవన్ దగ్గర ఆమెను కలిసి ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఆమెను కలిసిన వారిలో శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి కృష్ణా రావు, జిల్లా ఇన్చార్జి గాదెం వెంకట త్రినాధరావు, నరసన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మామిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి

విశాలాంధ్ర - కవిటి : ఉద్యోగి తన విధి నిర్వహణలో చేసిన సేవలే వారికి గుర్తింపు నిస్తాయని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం కవిటి ఎంపీడీవో కార్యాల యంలో డిప్యూటీ ఎంపీడీవో (ఈవోపీఆర్డి) గా శివాజీ పాణిగ్రహి విధులు నిర్వహిస్తూ బుధవారం ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా కార్యాలయం వద్ద ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన సేవలు నిరుపమానం అని కవిటి మండలంలో ఈవోపీఆర్డిగా పని చేస్తూ పదవీవిరమణ చేసిన శివాజీ పాణిగ్రహి సేవలు వెల కట్టలేవని అన్నారు. ఆయన చేసిన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అశోక్, జడ్పీ చైర్పర్సన్ పీరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్,జనసేన జిల్లా కార్యదర్శి, కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్, ఎంపీడీవో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు ఆయనను ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ ఉద్యోగికి ఘన సన్మానం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం బారువ స్టేట్‌బ్యాంక్‌లో సెక్యూరిటీగా విధులు నిర్వహించి విశేష సేవలందించి బుధవారం పదవీవిరమణ గావించిన కొత్తూరు కాశీపతిని బారువ, సోంపేట స్టేట్‌బ్యాంక్ బ్రాంచ్‌ల మేనేజర్లు, అధికారులు, సిబ్బంది బారువలో ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ సభ ఉత్సాహంగా ఉల్లాసంగా బీచ్‌రోడ్డులోని కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు కాశీపతి సేవలను కొనియాడారు. సోంపేట, బారువ ఎస్‌బిఐ అధికారులు సిబ్బంది దుశ్శాలువలు కప్పి జ్ఞాపికలు అందించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. అలాగే శ్రీశయన చైతన్యదీపిక తరపున అధ్యక్షుడు దేవాడ మోహనరావు, ఉపాధ్యక్షుడు పొడుగు కామేష్, కార్యదర్శి బల్ల జానకిరావు, తడక మాధవరావు, దూగాన లోకనాథం తదితరులు దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బారువకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా అంతరాయంతో ప్రజల అవస్థలు

- అర్థరాత్రి సమయంలో ఈదురుగాలులు. - తెగిపడిన విద్యుత్ తీగలు

విశాలాంధ్ర - టెక్కలి : విద్యుత్ సరఫరా అంతరాయంతో ప్రజలు అనేక అవస్థలు పడ్డారు. మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి సమయంలో వాతావరణం మారడంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు సంభవించడంతో విద్యుత్తు తీగలు తెగి క్రింద పడడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో టెక్కలి తోపాటు పరిసర గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఆందోళన చెందారు. అయితే బుధవారం మధ్యాహ్నం వరకు విద్యుత్తు లేకపోవడంతో ప్రజలు ఉక్కపోత, నిత్యవసర త్రాగునీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం విద్యుత్ అధికారులు విద్యుత్తు వైర్లను మరమ్మత్తులు చేసినప్పటికీ కొన్ని వీధుల్లో మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ రాకపోవడంతో తీవ్ర అవస్థలకు గురయ్యారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకి విద్యుత్తు మరలా రావడంతో ఒక్కసారిగా ఉపశమనం పొంది ఊపిరి పీల్చుకున్నారు.

ఓటరు జాబితాలో మార్పులపై సమావేశం

విశాలాంధ్ర - టెక్కలి : ఎన్నికల కోసం ఓటరు జాబితాలో చేయాల్సిన మార్పులు చేర్పులను అధికారులు దృష్టికి తీసుకురావాలని ఏవో రషీద్ మహమ్మద్ అన్నారు. మండల కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి ఆదేశాల మేరకు బుధవారం ఏవో అధ్యక్షతన వివిధ పార్టీ నాయకులతో డివిజన్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించి ఫార్మ్ 16 పై వివిధ పార్టీల సూచనలు, సలహాలు, ఫిర్యాదులు ను ఆయన స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్లుగా నమోదు చేయడం, ఓటరు జాబితాలో సవరణలు చేయడం వంటివి చేపడుతారని, రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కోరారు. కొత్త ఓటర్లు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పు, చేర్పులు, జాబితాలో చనిపోయిన వారి పేర్లను, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారు పేర్లు తొలగింపు, చిరునామా మార్పు, తప్పులను సరిదిద్దడం వంటివి అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడ మారింది రోయ్ శ్రమజీవుల జీవితాలు

విశాలాంధ్ర - పొందూరు : దేశంలో స్వాతం త్రయం వచ్చినా స్వేచ్ఛలేని జీవితాలతో, శ్రమ జీవుల కాళీ కడుపుల ఆకలి మంటలతో అలమట్టిస్తున్న జీవన గాథ నేతలు కళ్లప్పగించి చూస్తూ కనికరం లేని కక్కోటుకులుగా, అవసరం లేకపోతే ఆమడ దూరం? ఎన్నికలొస్తే కనికరం చూపిస్తూ? అవసరం తీరితే శ్రమజీవులు పై చీకొట్టే రీతిలో వ్యవహరిస్తున్న నేటి సమాజంలో శ్రమ జీవుల జీవితాలు అందాకారమే? పుట్టగొడుగుల్లా పుట్టి కోస్తున్న రాజకీయ పార్టీలు, మాటల గారి డిలీ తో కల్లబుల్లి కథల జెప్పి, సంగానాసి మాటలతో కార్మికులను మోసగించడం ఆనాటి బ్రిటిష్ వాళ్ళు కన్నా పెద్ద మోసకారులయ్యారు. ఎన్నికల మ్యాన్ పోస్టోలో పేదలకే ప్రభుత్వ పథకాలంటూ వాగ్దానాలిచ్చిన నేటి తరం నేతలు వారి మోచెయ్యి నీరు తాగే బడా బాబులకి ప్రభుత్వ పథకాలు అందిస్తూ పేదల జీవితాలను నిరుపేదలు చేస్తున్నారు. నేటికి రెక్కాడితే కాని డొక్కా నిప్పుకోలేని పరిస్థితులు ఉన్న అణగారిని వర్గాల శ్రమజీవులు రోడ్లపై ముచ్చులేరుకుని, చిత్తుకాగి తాలను కూడబెట్టుకోడానికి కుమ్ములాటలే కనిపిస్తున్నాయి. బడా బాబులకు పథకాలు? నిరుపేద కార్మికులకు శటకోపాలు ఇదే ఈనాటి కాల ప్రభుత్వ కల్లబొళు ్ర కదలతోనే కాలం చెల్లుబాటు చేస్తున్నారు. పేదల పథకాలు కార్యకర్తలు ధనవంతులు స్వాహా చేస్తుంటే? శ్రమజీవుల బతుకులు జీవన స్థితిగతులు అంతరించిపోతున్నాయి. లెనిన్ జెండాపై నీచ రాజకీయాలు చేసిన బూర్జువ రాజకీయ పార్టీలను బూడిద పాలు చేసేందుకు శ్రమ జీవులు కదం తోక్కి సమస్యల పోరాటం కోసం పోరు బాట సలపడానికి పరుగులు తీయడానికి మేడే నుండి శ్రీకారం చూడితే కానీ శ్రమజీవుల జీవితాలకు అందాకారమే ఇకనైనా మేలుకో అరుణ పతాకం పిలుస్తుంది రా కదలిరా అంటూ శ్రమ జీవుల హక్కుల కోసం న్యాయమైన పోరాటానికి సన్నద్ధం కావడమే నేడున్న ఈ తెల్ల ధరలను తరిమి కొట్టడానికి సాధ్యమవుతుంది. ఆశయాలా సాధనలో అసువుల బాసిన అమరుల త్యాగాలను కొనియాడుతూ ఈ బానిస సంకెళ్లను తెంచుకొని ఎర్రజెండా బాటలో పోరు సైరన్ మోగించాలని ఆశిద్దాం.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస మండలం తోటాడ, దూసి, అక్కి వరం, వంజంగి గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సర ఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వం రావు బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాల్లో చెట్ల కొమ్మలు తొలగించట, విద్యుత్ లైన్ల నిర్వ హణ కొరకు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరా యం కలుగుతుందని తెలియ జేశారు. ఈ అంతరాయానికి వినియోగ దారులు సహకరించాలని తెలిపారు.

శాసనసభ డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : శ్రీకాకుళం జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రాలైన అరసవల్లి, శ్రీకూర్మం దేవాలయాలను దర్శన నిమిత్తంబుధవారం శ్రీకాకుళం విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ని గౌరవార్థంగా పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు మర్యాద పూర్వకంగా బుధవారం కలవడం జరిగింది. ఆయనతోపాటు గురజాల ఎమ్మెల్యే జగన్మోహన్ తదితరులుకూడా ఉన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించే దిశగా ప్రతి ఒక్కరం కృషి చేద్దాం..

విశాలాంధ్ర - మెళియాపుట్టి : అవగాహన లోపంతో ఇంకా అక్కడక్కడ చేస్తున్న బాల్యవివాహాలను నిర్మూలించే దశగా ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా అన్నారు. మండల కేంద్రంలో గల స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో ఐసీడీఎస్ పీఓ విమలారాణి ఆధ్వర్యంలో బుధవారం నాడు కిషోర వికాసం శిక్షణ కార్యక్రమంను పలు శాఖలకు చెందిన ఉద్యోగులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించాలని, బాలికల పై సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలన్నారు. ఐసీడీఎస్ పీఓ విమలారాణి మాట్లాడుతూ బాల్య వివాహాలతో పాటు సైబర్ నేరాలు, మహిళలు, బాలికల పై అత్యాచారాలు, భృణహత్యలు తదితర అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మే 2వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు వేసవిలో ప్రత్యేక ప్రచారాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

విద్యార్థుల ప్రతిభను వెలికితీసేవి క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - టెక్కలి : విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ పాట వాలను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో ద్రోహర్దపడతాయని శాఖా గ్రంథాలయ అధికారిని బి. రూపవతి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శాఖ గ్రంధాలయంలో బుధవారం పుస్తకపటనం మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సును గుర్తించేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో ఉపయోగ పడతాయని, ఈ పోటీల ద్వారా విద్యార్థులకు సమయపాలన పై సరైన స్పష్టత వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మఒడి ఆంగ్లయ ఉపాధ్యాయుడు రవి కుమార్, పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రామికులే అభివృద్ధిలో భాగస్వాములు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



విశాలాంధ్ర - సంతబొమ్మాళి/కోటబొమ్మాళి : శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వా ములని పేర్కొంటూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వారికి శుభాకాంక్షలు తెలిపారు. నిమ్మాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన బుధవారం విడుదల చేశారు. ప్రజా పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తోందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తోందని అన్నరు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం వారి అభ్యున్నతికి తప్పకుండా దోహద పడుతుందని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య మిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల శ్రమ వల్లే సమస్త సంపదలు సమకూరుతాయని చెప్పారు. వారికి శుభం చేకూరాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : వేసవి శిక్షణ కార్యక్రమం స్థానిక జిల్లా గ్రంధాలయంలో మూడవ రోజు బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బి. కుమార రాజ్, గ్రంధాలయ ఉప గ్రంధా పాలకులు శంకరరావు మరియు గ్రంధాలయ గ్రేడ్ 3 అధికారి భాస్కరరావు విచ్చేసి పిల్లలకు అభినందనలు తెలిపారు మీరందరు అభివృద్ధిలోకి వెళ్లాలంటే ఇలాంటి శిక్షణ శిబిరంను వినియోగించు కోవాలని అన్నారు.ఇలాంటి శిబిరంలను ప్రభుత్వాలు నిర్వహించడం అమోగమని అన్నారు. సంఘా సేవకులు సోదవరం ఈశ్వరరావు ప్రతి సంవత్సరం స్వచ్ఛందంగా ఇక్కడకు వచ్చి పిల్లలతో మమేకమై తనలో ఉన్న కళలను పిల్లలకు పాటల పోటీలు, చిత్రలేఖనం , డాన్స్, ఆటల పోటీలు నిర్వహించడమే కాకుండా కవితలు ఎలా వ్రాయడం, ధర్మ సందేహాలు, చిత్రకళలో మెలుకువలు నేర్పుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో విద్యార్థులు, విద్యార్థినులు ఉత్సహంగా పాల్గొనడం తల్లి దండ్రుల ప్రేరణ ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమలో విద్యార్థులు తెలియని విషయాలను తెలుసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దాత్రి, దేవి, కోమలి నీలిమ స్నేహంజలి, నందిని లోకేష్ సాయి, తనుశ్రీ, యువరాజ్ పాటలు పాడి ఉన్న విద్యార్థి, విద్యార్థినులలో ఉత్సహం పెంచారు. జిల్లా గ్రంధాలయం సిబ్బంది మోహన్, వరలక్ష్మి, సిహెచ్ శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు

శేష జీవితం సంతోషంగా గడపాలి : జిల్లా ఎస్పి కె.వి మహేశ్వరరెడ్డి

ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు ఘన సత్కారం

విశాలాంధ్ర - స్పోర్ట్స్/క్రైం : ఉద్యోగ విరమణ పొందిన అనంతరం సంతోషం గా శేష జీవితాన్ని గడపాలని జిల్లా ఎస్పి కె.వి మహేశ్వర రెడ్డి ఉద్యోగ విరమణ పొందిన వారికి సూచించారు. ఏప్రిల్ 30, బుధవారం ఉద్యోగ విరమణ పొందుతున్న వి.దేవదానం (ఎస్సై ట్రాఫిక్), పి.కోటేశ్వరరావు(ఆఫీస్ సూపరింటెండెంట్),ఎన్.అప్పల నాయుడు (ఏ.ఎస్సై వజ్రపు కొత్తూరు), ఎన్.చిన్నబాబు (ఆర్మ్.రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్) అను వారికీ జిల్లా ఎస్పి ముఖ్య అతిథిగా జిల్లా పోలీసు కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న వారికి జిల్లా ఎస్పి చేతులు మీదుగా దుశ్శాలువలు, పూల మాలలుతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం జిల్లా పోలీసు శాఖకు అందించిన సేవలు చాల గొప్పవని, విధి నిర్వహణలో అందించిన సేవలే ప్రతి ఉద్యోగికి గుర్తింపు తేస్తాయని కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవితాన్ని గడపాలని అన్నారు.ఉద్యోగం విరమణ పొందినప్పటికీ మీరు పోలీస్ కుటుంబ సభ్యులని ఎటువంటి అవసరం ఉన్న ఎడల జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళల అండగా ఉంటుందని జిల్లా ఎస్పి భరోసా కల్పించారు. ఈ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పోలీసు కార్యాలయ ఏ.ఓ సి. హెచ్.గోపినాథ్, ఆర్మ్ రిజర్వ్ ఆర్ఐ కె.నర్సింగరావు, కార్యాలయ సూపరింటెండెంట్లు భాల రాజు, లిల్లి బాయ్, పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వేసవి శిక్షణలు ఉపయోగకరం

శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - టెక్కలి : వేసవి సెలవులలో విద్యార్థులకు ఇలాంటి శిక్షణలు ఎంతో ఉపయోగ కరమని మండల విద్యాశాఖ అధికారి - 2 దాసుపురం చిన్నారావు అన్నారు. మండలంలోని ప్రజా చైతన్య కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత శిక్షణను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణలో ముఖ్యంగా భగవద్గీత, పరిచయం, యోగాభ్యాసం, తెలుగు, గణితం, ఆంగ్లం పట్ల నైపుణ్యాలు పెంపొందించడం మరియు ఆట పాట మాట ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయడం అభినందినీయమన్నారు. విద్యార్థులకు శిక్షణ ద్వారా విషయ నైపుణ్యాలు అందజేస్తున్న బి.అయ్యబాబు, టి.భాస్కరరావు, టీ.వైకుంతరావు, బి చిన్నారావు, ఎం నారాయణమూర్తి, డి.పాపారావు, కె.కామేశ్వరరావు, కే వైకుంతరావు సేవలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అనంతరం శిక్షణ పొందుతున్న 70 మంది విద్యార్థులకు ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు ఎం.రామారావు చేతులు మీదగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళా సమితి సభ్యులు డిఏ స్టాలిన్, మూల తాతయ్య, యు గణపతిరావు, ఏ చిట్టన్న, చిలుకు కృష్ణారావు, ఆర్వి రమణమూర్తి, జి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై ధాన్యం ఆరవేత.. ప్రయాణికుల ఆందోళన

విశాలాంధ్ర - జలుమూరు : మండలం అచ్చుతాపురం, నగరికటకం, శ్రీముఖలింగం పరిసర ప్రాంతాల్లో పండిన ధాన్యాన్ని రహదారిపై ఎండ వేస్తున్నందున వాహన రాకపోకలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని పలువురు ప్రయాణికులు ఆందోళన చెందు తున్నారు. దీనివలన రాకపోకలు సాగించే సమయాల్లో ఆదమరిస్తే ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని పలు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రహదారిపై ఎండవేసిన సమయాల్లో రోడ్డుకి ఒక ప్రక్కన వేసిన కొంత ఇబ్బంది ఉండదని కానీ రోడ్డంతా వేసినందువల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఏపీపీఎస్సీ మెయిన్స్ షెడ్యూలు మార్చాలి : ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు యుగంధర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : మే మొదటి వారంలో జరగనున్న ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్షల షెడ్యూలును మార్చాలని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులపై విద్యాపరమైన, భావోద్వేగ ఒత్తిడిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అధికారిక యూపీఎస్ సీ క్యాలెండర్ ప్రకారం, ప్రిలిమినరీ పరీక్ష మే 25న, మెయిన్ పరీక్ష ఆగస్టు చివరి వారంలో నిర్వహిస్తారని తెలిపారు. ఏపీపీఎస్సీ గ్రూప్1 మెయిన్స్ కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులలో చాలా మంది సివిల్ సర్వీసెస్ పరీక్షపై దృష్టి పెడతారన్నారు. ఈ సమయంలో ఏపీపీఎస్సీ మెయిన్స్‌కు, యూపీఎస్సీ ప్రిలిమ్స్ కు మధ్య 15 రోజుల వ్యత్యాసం ఉందన్నారు. ఈ రెండు పరీక్షలకు సిలబస్ విభిన్నంగా ఉంటుందని, అతి తక్కువ సమయంలో అటు ఏపీపీఎస్సీ, ఇటు యూపీఎస్సీ పరీక్షలకు పోటీపడటం చాలా అరుదైన విషయమని చెప్పారు. ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్ష విశ్లేషణాత్మక రచన, వివరణాత్మక కంటెంట్, చరిత్ర, భౌగోళికం, ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలు, కరెంట్ అఫైర్స్ ఆంధ్రప్రదేశ్-నిర్దిష్ట విషయాలతో లోతైన అవగాహనతో రూపొందిస్తారన్నారు. దీనికి విరుద్ధంగా యూపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్షకు బహుళ ఎంపిక ప్రశ్నలు (ఎంసీక్యూస్), సమయ నిర్వహణ, ఆబ్జెక్టివ్-శైలి తయారీకి సంబంధించిన స్థిరమైన అభ్యాసం అవసరమన్నారు. ఇది విద్యా ఒత్తిడి, పనితీరు క్షీణతను పరిశీలిస్తుందని తెలిపారు. ఫార్మాట్లలో వ్యత్యాసం, పరీక్షల మధ్య తక్కువ అంతరం కారణంగా, విద్యార్థులు అధిక ఒత్తిడిని ఎదుర్కొంటారన్నారు. యూపీఎస్సీ ప్రిలిమ్స్ జాతీయ పరిధిలో షెడ్యూలును రూపొందిస్తారన్నారు. దీంతో ఏపీపీఎస్సీ మెయిన్స్ ఈ ఏడాది సెప్టెంబరు లేదా అక్టోబరుకు వాయిదా వేయడం వలన ఆశావాదులు మొదట యూపీఎస్సీ ప్రిలిమ్స్, మెయిన్స్పై దృష్టి పెట్టడానికి సాధ్యమవుతుందని సూచించారు. రాష్ట్రం నుంచి అత్యధికంగా విద్యార్థులు రెండు పరీక్షలపైనా సమర్థవంతంగా సిద్ధమయ్యేందుకు దోహద పడుతుందన్నారు. జాతీయ సేవలలో రాష్ట్ర ప్రాతినిధ్యం పెరుగు తుందని, ప్రతిష్ఠాత్మకమైన రెండు పరీక్షలలో బాగా రాణించడానికి అభ్యర్థులకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ విషయం లో ప్రభుత్వం అభ్యర్థులకు అను కూలమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్, ఏఐవైఎఫ్ టౌన్ నాయకులు వై.వేణు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీకాకుళం
పేజి : 2
గురువారం 1, మే 2025

వ్యాధిగ్రస్తునికి మన ఊరు మన బాధ్యత హెల్పింగ్ హాండ్స్ ఆర్థికసాయం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం గోవిందాపురం పంచాయతీలో గల గోవిందపురం గ్రామానికి చెందిన కొండపు భాస్కరరావు గత కొంతకాలం నుంచి వ్యాధికి గురికావడంతో, ఆ గ్రామానికి చెందిన మన ఊరు మన బాధ్యత హెల్పింగ్ హాండ్స్‌కు చెందిన యువకులు బుధవారం 20000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మన ఊరు మన బాధ్యత హెల్పింగ్ ఫౌండేషన్ పేదవాళ్లకు వైద్య ఆరోగ్య ఖర్చులు కోసం పేదవాళ్ళకి చేస్తుంటారు. ఈ కార్యక్రమంలో కొండావు సురేష్, రేయి గోవిందరావు, ఏదూరు బుజ్జి, ఏదూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డా.కుమార్ నాయక్‌కు ఉరసం సత్కారం

విశాలాంధ్ర-పలాస: ప్రముఖ జానపద కళాకారుడు, ప్రభుత్వ కందుకూరి పురస్కార గ్రహీత, డాక్టర్ కుమార్ నాయక్‌కు ఉద్దానం రచయితల సంఘం (ఉరసం) ఆధ్వర్యంలో బుధవారం మండలం మాకనపల్లి గ్రామంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉరసం అధ్యక్షులు కుత్తుం వినోద్ మాట్లాడుతూ గతంలో రెండు నంది అవార్డులు, జానపద విభాగంలో డాక్టరేట్, నాగాలాండ్ గవర్నర్ లా గణేషన్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ,చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఘనత కుమార్ నాయక్ కే దక్కిందని అన్నారు. ప్రముఖ రచయిత గుమ్మడి సాంబమూర్తి మాట్లాడుతూ పలు సాహిత్య సంస్థలలోనూ, కళా సంస్థల్లోనూ ,విశేష సేవలు అందిస్తూ, నటుడిగా, దర్శకులుగా, సందర్భోచిత రచయితగా, సేవలందిస్తున్నందుకు శ్రీశ్రీ జయంతి సందర్భంగా కుమార్ నాయక్ కు సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. వేదికలో ప్రముఖులు, సాహితీవేత్తలు వంకల రాజారావు, శ్రీమతి కోయిల రామలక్ష్మి, సోరా రామారావు, అంగ ఆనందరావు, సైని మధు, కుత్తుం ప్రసాద్, పోతనపల్లి వెంకటేష్, బత్తిని విజయ్ కుమార్ ,తెప్పల రవి, కోయిల కోటేశ్వరరావు, కుత్తుం ముకుందరావు, బొడ్డు చిన్నారావు, ఉరసం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

యజ్ఞంలో విప్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం చిన్నకర్రివాని పాలెం, బట్టివానిపాలెం గ్రామంలో జరుగుతున్న కాశివిశ్వనాథ స్వామి ఆలయం, సింహద్వారం ప్రతిష్ట కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతోనే ముక్తి మార్గం లభిస్తుందని అన్నారు. నిత్య అన్న సంతర్పణ, హెూమాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్,బెందాళం తిరుమల కుమార్, ఆరంగి మధు,బెందాళం సురేష్,గ్రామ పెద్దలు, యువకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్: 89.84 శాతం హాజరు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: 2025-26 విద్యా సంవత్సరంలో పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం కోసం బుధవారం నిర్వహించిన పాలిసెట్ ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో మొత్తం 39 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ పరీక్ష జరిగింది. శ్రీకాకుళం సమన్వయ కేంద్రం పరిధిలోని 25 కేంద్రాల్లో బాలురు 3,835 మంది, బాలికలు 3,138 మంది మొత్తం 6,973 మంది హాజరుకావల్సి ఉండగా 6,183 మంది హాజరయ్యారు. టెక్కలి సమన్వయం కేంద్రం పరిధిలోని 14 కేంద్రాల్లో బాలురు 2,598 మంది బాలురు, 1,802 మంది బాలికలు మొత్తం 4,400 మంది హాజరుకావల్సిఉండగా 4,034 మంది హాజరయ్యారు. రెండు సమన్వయ కేంద్రాల్లో కలిపి బాలురు 6,433 మంది, బాలికలు 4,940 మంది మొత్తం 11,373 మంది హాజరుకావల్సిఉండగా 10,217 మంది హాజరై 89.84 శాతం నమోదైంది. ఈ పరీక్షల నిర్వహణకు సమన్వయకర్తలుగా డాక్టర్ బి. జానకిరామయ్య, ఎ.గోపి, జిల్లా పరిశీలకులుగా డాక్టర్ ఎల్. విజయలక్ష్మి వ్యవహరించారు.

అధికారులతో సమీక్షించిన పియుసి ఛైర్మన్

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో పియు సి ఛైర్మన్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఎమ్మెల్యే, శాసనసభ పియుసి కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించి అధికారులతో కలిసి రాజ ధాని అమరావతి లోని అసెంబ్లీ కమిటీ హాలు లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో జాయింట్ సెక్రెటరీ సుబ్బారెడ్డి అకౌం టెంట్ జనరల్, పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మజ, ప్రిన్సిపల్ సెక్రటరీ, సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించి సంస్థలు పనితీరు పైన సమీక్షించారు.

చిన్నాల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన

విశాలాంధ్ర -జలుమూరు: సారవకోట మండలం కుమ్మరిగుంట గ్రామానికి చెందిన చిన్న లక్ష్మి (90) మంగళవారం అర్ధరాత్రి సమయంలో మరణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం సాయంత్రం మాజీ ఉపముఖ్యమంత్రి, సీనియర్ మాజీ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కాసేపు పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు ఆ పార్టీ నేతలు యాళ్ల శ్యామలరావు, కొండల బాబురావు, పార్సెల్ తేజేశ్వరరావు, కత్తిరి అప్పలనాయుడు, పలువురు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహం ఢీ: ఒకరికి గాయాలు

విశాలాంధ్ర - నందిగాం: మండలం నరేంద్రపురం పంచాయతీ పాలవలస సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సుభద్రాపురం గ్రామానికి చెందిన దుక్క కృష్ణారావు తన ఇంటి నుంచి ఉపాధి పనులకు వెళ్తుండగా నందిగాం నుంచి పలాస వైపు అతి వేగంతో రాంగ్‌రూట్లో ద్విచక్ర వాహనంపై వస్తున్న పాలవలసకి చెందిన పెంట తిరుమల బలంగా ఢీ కొనగా కృష్ణారావుకి గాయాలయ్యాయి. గాయపడిన కృష్ణారావు ను టెక్కలి జిల్లా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కృష్ణారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్‌సీ ఢిల్లేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

- సర్పంచ్ బెందాళం శ్రీరామ్ ప్రసాద్

విశాలాంధ్ర-కవిటి: గ్రామాలలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన బల్లెడపేటలో పంచాయితీ నిధులతో వేసిన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మంచినీటికి ప్రజలు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుద్ది సతీష్,మాజీ ఎంపీటీసీ బి. విజయ్,సనపల శ్రీపతి, బల్లెడ తేజేశ్వరరావు,బాలక బాలరాజు, జయ ప్రకాష్, బల్లెడ్ శ్రీపతి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలకు బాసటగా నిలవండి

- పి4 సర్వే ద్వారా 75,566 కుటుంబాల గుర్తింపు

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పి4 (పబ్లిక్-పీపుల్ పార్ట్నర్షిప్ ఫర్ పావర్టీ ఎలిమినేషన్) విధానాన్ని శ్రీకాకుళం జిల్లాలో ప్రభావవంతంగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. సమాజంలో ఆర్థికంగా అట్టడుగున ఉన్న 20 శాతం వెనుకబడిన కుటుంబాలను "బంగారు కుటుంబాలు"గా గుర్తించామని, జిల్లాలో మొత్తం 75,566 కుటుంబాలు ఈ దిశగా ఎంపికయ్యాయని వెల్లడించారు. వీరిని సమాజంలో ఉన్నత స్థితికి చేర్చేందుకు 10 శాతం మంది "మార్గదర్శులు"గా ముందుకు వచ్చి, ఒక్కో బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకుని వారికి విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, ఇతర అవసరాల కోసం తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. దీని ద్వారా ప్రభుత్వ-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పి4 సర్వేలో గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలనుకునే వారు (హెచ్‌టీటీపీఎస్: //జీరో‌ప్రావర్టీపి4 డాట్ఏపీడాట్‌జీవో వీడాట్‌ఇన్/క్రియేట్ అకౌంట్ డాట్‌హెచ్‌టీఎంఎల్) వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మాత్రమే కాకుండా రాష్ట్రం, దేశం నలుమూలలలో ఉన్న శ్రీకాకుళం వాసులు ముందుకు రావాలని ఆయన కోరారు.

మత్స్యకారులు అభివృద్ధికి కూటమి కృషి

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర -పోలాకి: మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అన్ని విధాల కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం పోలాకి మండలంలో రాజారాంపురం గ్రామ పంచాయతీలో సాయంకాలం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం వేట నిషేదించే కాలంలో జీవన భృతి 10,000 నుండి 20,000 వరకు పెంచడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారులకు అన్ని విధాల మెరుగుపరిచేలా కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు తో పాటు సాగునీరు పరిష్కరిస్తామని తెలిపారు. రాజారాంపురం షిప్పింగ్ హార్బర్ కావాలని ప్రభుత్వ దృష్టిలో ఉందని అన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో చంద్రన్న బీమాను మత్స్యకారులకు రద్దు చేసిన సంగతి గుర్తు చేశారు. ముందుగా పరిసర గ్రామ మత్స్యకారులకురెండు కోట్ల 71 లక్షలు రూపాయలు చెక్కును మత్స్యకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూ టమి నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

భిలాయి వాడబలిజ జాతీయ సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-పలాస: భిలాయి వాడబలిజ జాతీయ సంఘం, త్రైవార్షిక ఎన్నికలు బుధవారం కుర్సీపార్ లోని సంఘ భవనంలో జరిగాయి. అధ్యక్షుడుగా డా. లండ జగన్నాథ్ రావుకు 224 ఓట్లు పోలవగా తన సమీప ప్రత్యర్థి కొవిరి రాజుకు 196 లభించాయి. మూడో అభ్యర్థి భట్టి వెంకట రావుకు కేవలం 43 ఓట్లు వచ్చాయి. డా. లండ జగన్నాథ్ రావు 28 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి పదవికి కొండప్ప కూర్మారావు(172) తన సమీప ప్రత్యర్థి లండ చైతన్య (156) కు 16 ఓట్లు తేడాతో ఓడించారు. మూడో అభ్యర్థి వాసుపల్లి వైకుంఠ రావు కు 118 ఓట్లు వచ్చాయి. అలాగే కోశాధికారిగా వాసుపల్లి యోగి రత్నం(204) తన సమీప ప్రత్యర్థి బైపల్లి అప్పారావు (168) కు 36 ఓట్లు తేడాతో పరాజయం చవి చూపారు. మూడో అభ్యర్థి కాస శ్యాంసుందర్ రావు కు కేవలం 70 ఓట్లు వచ్చాయి. సీనియర్ ఉపాధ్యక్షుడిగా తోట లోకనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంకా ఉపాధ్యక్షు రాలుగా మైలపల్లి కామాక్షమ్మ, ఉప ప్రధాన కార్యదర్శిగా కోడ కూర్మారావు, సంయుక్త కార్యదర్శిగా బైపల్లి దేవదాసులు గెలుపొందారు.

అలాగే కార్యవర్గ సభ్యులుగా బైపల్లి రవి, కొవిరి ముకేష్ కుమార్, మైలపల్లి లోకేష్ కుమార్,కోడ కృష్ణమూర్తి, మద్దు దాలయ్య, తిరుపతి రావు, దౌలపల్లి శ్రీనివాసరావు, దాసరి రాజు,గుంటి ధనరాజు, జి గిరిబాబు, పి వెంకట రావు మరియు రిక్క బాలరాజు ఎన్నికయ్యారు. ప్రధాన ఎన్నికల అధికారి లండ కాళిదాసు పర్య వేక్షణలో ఆరుగురు సహాయ అధికారుల సహకారంతో ఎన్నికలు శాంతియుతంగా జరిగాయి.

పాలిథిన్ కవర్ల వెనుక మున్సిపల్ అధికారుల బాగోతం

అక్రమ వ్యాపారులతో ద్వైపాక్షిక చర్చలు విజయవంతం

విశాలాంధ్ర -పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో పాలిథిన్ కవర్ల విక్రయాలు నిషేధించాలని ఎన్నో పోరాటాలు ఉద్యమాలు జరిగిన కవర్ల నిర్మూలన సమస్య సమస్యగానే మిగిలిపోయింది. పాలిథిన్ కవర్లు అమ్మకాలు నిషేధమంటూ మున్సిపాలిటీ అధికారులు సంబంధిత యాజమాన్యాలకు హుకుం జారీ చేశాయి. ప్లాస్టిక్ పాలిథిన్ రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని శపథం చేశాయి. అదే స్థాయిలో హడావుడి సృష్టించాయి. ఈ క్రమంలో కొంతమంది మీద కేసులు కూడా నమోదు అయ్యాయి. దీంతో మున్సిపాలిటీకి చెందిన కొంతమంది ఈ పాలిథిన్ కవర్లు విక్రయాలు చేసే ముఠా లో గల ఏడుగురు సభ్యులు రహస్యంగా సమావేశమై మున్సిపల్ అధికారులతో చర్చలు జరిపారు. పాలిథిన్ కవర్లు యథా విధంగా అమ్ముకుంటామని అందుకు తమకు అమ్యమ్యాలు ఇచ్చుకుంటామని చెప్పుకుంటూ చర్చలు సాగించాయి. 6 నెలలకు అర్థ సంవత్సరానికి 50వేల రూపాయలు ఇచ్చేందుకు అంగీకరించాయి. ససేమిరా కాదు అన్న మున్సిపల్ అధికారులకు అదే అర్థ సంవత్సరానికి లక్ష రూపాయలు చొప్పున సంవత్సరానికి 2 లక్ష రూపాయలు ఇస్తామని ఈనెల 27న ఆదివారం పాలిథిన్ కవర్ల అమ్మకం దారులు మున్సిపల్ అధికారులకు జరిగిన ద్వైపాక్షిక చర్చలు విజయవంతంగా ముగిశాయి. వాస్తవానికి పాలిథిన్ కవర్ల అమ్మకం నిషేధాన్ని ప్రభుత్వం ప్రకటించగా అందుకు విరుద్ధంగా మున్సిపల్ అధికారులే గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అక్రమ అమ్మకాలకు కీలక పాత్ర వహించడం కోసమెరుపు. అయితే జరిగిన సంగతి తెలుసుకున్న కొంతమంది మీడియా ప్రతినిధులు సంబంధిత అధికారులను నిలదీయడంతో ఆ మీడియా ప్రతినిధులకు ఎంతో కొంత చెప్పి సమస్యను తమ వరకు తీసుకురాకుండా చూసుకోమని సంబంధిత అధికారి స్వయంగా మధ్యవర్తిగా ఉన్న వ్యక్తికి ఫోన్ చేసి చెప్పడం మరొక విశేషం. ఇదిలా ఉండగా కేవలం పాలిథిన్ కవర్లు హెూల్సేల్ అమ్మకమ్మ దారులు పైనే కాకుండా రిటైల్ అమ్మకదారులపై కూడా మున్సిపల్ సిబ్బంది దాడులు చేసి వారి నుంచి కూడా ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారని పలువురు వాపోతున్నారు. పాలిథిన్ కవర్ల పుణ్యమా అని మున్సిపల్ అధికారులు కొందరు తమకు ఉన్న అన్ని మార్గాలు ద్వారా దోచుకుంటున్నారని సర్వత్రా విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.

జనన ధ్రువపత్రాలకై పడిగాపులు

విశాలాంధ్ర - మందస: అపార్ విద్యా విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలలో జనన ధ్రువపత్రాలు లేని ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు జనన ధ్రువపత్రాల కోసం విద్యార్థులు పడిగాపులు కాస్తున్నారు. మందస మండలం పరిధిలో గ్రామ సచివాలయాలు, మీసేవ కేంద్రాల ద్వారా వేలాది మంది దరఖాస్తులు చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల పుట్టిన తేదీ ధ్రువపత్రాల కోసం దరఖాస్తులు చేసి ఆరు నెలలు పైబడుతున్నప్పటికీ జనన ధ్రువపత్రాలు మంజూరు కాకపోవడంతో మందస తహసిల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్ల అరిగేలా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తిరుగుతున్నారు. బర్త్ సర్టిఫికెట్ మంజూరు కోసం డబ్బులు లంచాల రూపంలో ఇచ్చుకోలేని పరిస్థితిలో పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు. బర్త్ సర్టిఫికెట్లు మంజూరు కోసం పలాస రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని అక్కడి కార్యాలయం నుంచి మంజూరు కావడం లేదని నాలుగు నెలలుగా తాము చేసిన ప్రతిపాదనలు పెండింగ్ లో ఉంచేసారని తమకు తహసిల్దార్ కార్యాలయం ఉద్యోగులు సమాధానం ఇస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు పలువురు విలేకరులు ముందు వాపోయారు. బర్త్ సర్టిఫికెట్ కావాలంటే పలాస రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి వెళ్లి చెప్పాలని తమ పరిధిలో లేదని కార్యాలయం ఉద్యోగులు చెబుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని దరఖాస్తు చేసుకున్న వేలాదిమంది విద్యార్థులకు జనన ధ్రువ పత్రాలు మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



శివానీ విద్యార్థులు ఎలక్ట్రికల్ వ్యాన్ తయారీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో మెకానికల్ బ్రాంచ్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ప్రాజెక్ట్ వర్క్ భాగంగా ఎలక్ట్రికల్ వ్యాన్ను తయారుచేశారు. పాత పెట్రోల్ ఇంజన్ వ్యాన్‌ను తీసుకుని దానిని సమూలంగా బ్యాటరీ ఆధారిత రవాణా వాహనంగా రూపొందించారు. ముఖ్యంగా ఇందులో 72 వాట్స్, 100 ఏహెచ్ ప్రెజమేటిక్ సేల్స్ బ్యాటరీ, 5 కే డబ్ల్యూ మోటారు, డిఫరెన్షియల్ గేర్ బాక్సును అమర్చి అవసరమైన మార్పులు చేసి ఎలక్ట్రికల్ వాహనాన్ని తయారుచేశారు. ఈ వాహనం 10 మంది ప్రయాణీకులతో, 70 కిలో మీటర్ల వేగంతో, 80 కిలో మీటర్ల మైలేజీతో నడుస్తుంది. ఈ వాహనం తయారీకి అయ్యే ఖర్చు రూ.2 లక్షలను కళాశాల యాజమాన్యం సమకూర్చింది. మెకానికల్ విభాగాధిపతి ఎస్.ల క్ష్మణరాజు పర్యవేక్షణలో విద్యార్థులు దీనిని తయారుచేశారు. ఈ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీటీ చంద్రశేఖర్. యాజమాన్య ప్రతినిధులు అభినందించారు.



కొత్తపేట రోడ్డుకు నాబార్డు నిధులు మంజూరు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: మండలంలోని తోట పాలెం జంక్షన్ నుంచి కొత్తపేట మీదుగా అంబేడ్కర్ నగర్ (మాలముద్దాడ) వరకు 5.2 కిలో మీటర్ల నిడివి గల రోడ్డు నిర్మాణానికి రూ.3కోట్లు నాబార్డు నిధులు మంజూరయ్యా యని ఎఈ హేమలత తెలిపారు. ఈ మేరకు టెండర్లు ఖరారైన తర్వాత పనులు ప్రారంభిస్తా మన్నారు. ఎన్నో ఏళ్లుగా మరమ్మతులకు ఈ రోడ్డు మీద ప్రయాణించాలంటేనే ఇక్కడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామానికి ఏ అధికారి వెళ్లినా, ప్రజాప్రతినిధి వెళ్లినా రోడ్డు మెరుగునకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఇక్కడి ప్రజలు విజ్ఞప్తిచేశారు. ఎచ్చెర్ల శాసనసభ్యుడు నడుకుదిటి ఈశ్వరరావు స్పందించి నాబార్డు నిధులు మంజూరుకు చొరవ చూపడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-సోంపేట: మండలం బారువ గ్రామంలో పురాతన చారిత్రక ప్రాశస్త్యం కలిగిన శ్రీబ్రహ్మజనార్ధనస్వామి ఆలయ పునర్నిర్మాణానికి బుధవారం అంకురార్పణ జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ ఎ.వి.రామకృష్ణ, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ అజిత్‌బాబు తదితరుల సమక్షంలో శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. బారువ గ్రామపెద్దలు, ఆలయ పురోహితులు, ప్రముఖ అస్ట్రాలజర్ భువనేష్ పాణిగ్రాహి తదితరుల సమక్షంలో వేద మంత్రాల నడుమ ఈ ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం గుప్తుల కాలంలో నిర్మించబడిన బారువ బ్రహ్మజనార్ధనస్వామి ఆలయం ఇప్పటికీ ఒక చారిత్రక ఆలయంగా పరిగణిస్తున్నారు. ఈ ఆలయ నిర్మాణం వెనుక ఎంతో చారిత్రక ప్రాశస్త్యం కూడా ఉందని చెప్పవచ్చు. అటువంటి ఆలయం వేల సంవత్సరాలు కావడంతో శిధిలావస్థకు చేరుకుంటున్న పరిస్థితుల్లో ఆలయ వైభవాన్ని కాపాడుకోవాలన్న సంకల్పంతో గ్రామస్తులంతా ఏకమై కోట్లాది రూపాయలతో ఆలయ నిర్మాణానికి నడుం బిగించారు. ఈ కార్యక్రమం పట్ల బారువతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలు ఎంతో హర్షం వ్యక్తం చేశాయి.

భూ సమస్య పరిష్కారం ఎండార్స్‌మెంట్‌లు పంపిణీ

విశాలాంధ్ర - సోంపేట: సోంపేట పట్టణంలోని నాలుగు వీధులు ప్రజలు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న భూసమస్యకు రెవెన్యూ యంత్రాంగం ఎట్టకేలకు పరిష్కారం చూపిన విషయం తెల్సిందే. ప్రజలంతా 22ఎలో ఇళ్లు, భూములు నమోదైనట్లు ఆందోళన చెందినప్పటికి ఉన్నతాధికారులు ఈ సమస్యను సమగ్రంగా పరిశీలించి సాంకేతిక సమస్యను సరి చేయడంతో ఇక్కడ పరిస్థితులు మామూలు స్థితికి వచ్చాయి. సమస్య పరిష్కారం కాని దశలో బాధితులు ఆన్‌లైన్ ద్వారా వ్యక్తిగతంగా అనేక మంది జిల్లా జాయింట్‌కలెక్టర్‌కు పిజిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేసిన సంగతి తెల్సిందే. సమస్య పరిష్కారం జరిగినట్లు ఫిర్యాదుదారులకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఎండార్స్‌మెంట్‌లను మంగళ, బుధవారాల్లో తహశీల్దార్ అప్పలస్వామి అందజేశారు. దీని పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

3, 4 తేదీల్లో బారువలో బీచ్ ఫెస్టివల్

విశాలాంధ్ర - సోంపేట: మే నెల 3, 4 తేదీల్లో బారువలో బీచ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు మళ్లీ మొదలయ్యాయి. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ బారువ బుధవారం చేరుకుని వివిధ అధికారులతో కలిసి ఏర్పాట్లు చేపట్టారు. బారువ బీచ్‌లో ఏర్పాటు చేయదలచిన లైటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నపిల్లలు క్రీడలుద, ఒంటెలు, గుర్రాల ఏర్పాట్లు, రివర్ బోటింగ్ మొదలైన ఏర్పాట్లు గూర్చి జిల్లా టూరిజం అధికారితో పాటు పలాస ఆర్డీఓ వెంకటేష్, పోలీస్ అధికారులతోను చర్చించారు. ఏప్రిల్ నెలలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించ తలపెట్టినప్పటికీ అనివార్య కారణాల వల్ల మే నెలకు వాయిదా వేసిన విషయం తెల్సిందే. ఈ కార్యక్రమంలో సోంపేట తహశీల్దార్ అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం బలోపేతానికి కృషి

విశాలాంధ్ర - పలాస: బ్రాహ్మణ సంఘం బలోపేతనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఒడియా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శివాజీ పాణిగ్రాహి అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పూజారి వీధి రాధకాంత ఆలయంలో 25 మంది బ్రాహ్మణ వటువులకు చారి కర్మ పూజలు, యజ్ఞపవితధారణ చేసి ఆలయాలకు ఊరేగింపు చేసారు. అనంతరము జరిగిన సమావేశములో ఆయన మాట్లాడుతూ ఒడియా బ్రాహ్మణులను సామాజికంగా ఉన్నతి చేయడానికి తమ సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. వటువులకు దీవించి ఉపనయన కార్యక్రమం పూర్తి చేసారు. కార్యక్రమంలో జిల్లా ఒడియ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ త్యాడీ, సభ్యులు బాబురావు పండా, నిత్యనంద పండా, సంతోష్ పండా, రాజేష్ వండా, ప్రదీప్ పాత్రో, పూజారి రవి, సంతోష్, బ్రాహ్మణ ప్రజలు పాల్గొన్నారు.

జన జాగృతి సారధ్యంలో శ్రీశ్రీ జయంతి

విశాలాంధ్ర-పలాస: మహాకవి శ్రీ శ్రీ రచనలు సమాజాన్ని జాగృతం చేస్తాయని జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి, అధ్యక్షులు డాక్టర్ కుమార్ నాయక్ లు అన్నారు. బుధవారం కాశీబుగ్గ జన జాగృతి కార్యాలయంలో శ్రీరంగం శ్రీనివాసరావు(శ్రీ శ్రీ) 115 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాహిత్యం సజీవంగా ఉంచడం, భావితరాలకు అందించడం మన ఆవశ్యకతని అన్నారు. వర్ధమాన రచయితలకు ప్రాచీన సాహిత్యాన్ని అందించి జనజాగృతి ,ప్రోత్సహిస్తుందని అన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి బండారి కాళిదాసు మాట్లాడుతూ ఉత్తమ గ్రంథాలను జాగృతి భద్రపరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో చెల్లూరి కైలాస్, బి మాధురి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వర జయంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: కుల, వర్ణ, లింగ భేదాలను వ్యతిరేకించిన మహాత్మ బసవేశ్వర తత్వాలు దేశవ్యాప్తంగా ప్రభావం చూపాయని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బసవన్న చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. బసవన్న 12వ శతాబ్దపు తత్వవేత్తగా సమానత్వాన్ని బోధించారని, అనుభవ మంటప స్థాపించారని జేసీ గుర్తుచేశారు. కార్యక్రమంలో డీఆర్‌వో వెంకటేశ్వరరావు, టూరిజం అధికారి నారాయణరావు తదితర అధికారులు పాల్గొన్నారు.